
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5

జయశంకర్

భూపాలపల్లి ములుగు

బుధవారం 16 అక్టోబరు 2024

నేటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల ఉచిత పంపిణీ కార్యక్రమం జిల్లాలో బుధవారం నుంచి చేపట్టనున్నట్లు పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ పశు వ్యాధుల నివారణ పథకం ద్వారా జిల్లాలోని 1,32,185 పశువులకు టీకాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. టీకాల పంపిణీకి 28 పశువైద్య బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. నవంబరు 14 వరకు టీకాల పంపిణీ కార్యక్రమం కొనసాగనుందని వివరించారు.

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. నెల 25లోగా పత్తి కొనుగోళ్లను ప్రారంభించాలన్నారు. మార్కెటింగ్, సహకార, సీసీఐ, పోలీసు, అగ్నిమాపక, వ్యవసాయ శాఖల అధికారులతోపాటు కాటన్ మిల్లుల యజమానులతో ఆయన కలెక్టరేట్‌లో మంగళవారం సమావేశమయ్యారు. పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. జిల్లాలో 93 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేసినట్లు తెలిపారు. నవంబరు మొదటి వారం నుంచి కొనుగోలు కేంద్రాలకు పత్తి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఐదు పత్తి మిల్లులు ఉన్నాయన్నారు. రైతులు పత్తిని విక్రయించేందుకు దగ్గరలోని మిల్లులకు ట్యాగింగ్ చేయాలన్నారు. కొనుగోలు చేసి పత్తిని నిల్వచేసేందుకు గోదాములు సిద్ధం చేయాలన్నారు. తూనికలు కొలతల శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రంలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలన్నారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పత్తికి మద్దతు ధర రూ. 7,521 ప్రకటించినట్లు పేర్కొన్నారు. సీసీఐ ద్వారా తేమ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. పత్తి లోడుతో వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారి కనకశేఖర్, అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఆర్డీవో సమ్మానీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మంగళవారం పరిశీలించారు. 'సమస్యల బాండాగారాలు' అనే శీర్షికన జిల్లాలోని గ్రంథాలయాల దుస్థితిపై 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల ప్రచురితమైన కథనంపై ఈ మేరకు స్పందించారు. పాఠకులకు పుస్తకాలను అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠకులు కోరిన విధంగా పుస్తకాలు, మాగ్జిన్స్, దినపత్రికలు తెప్పించాలన్నారు. గ్రంథాలయాలు మనుగడలో ఉండాలంటే కొత్త సభ్యులు చేరేలా కృషి చేయాలన్నారు. గ్రంథాలయ పన్ను వసూలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రంథాలయాలను సాధ్యమైనంత త్వరగా సొంత భవనాల్లో మార్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీలత, సిబ్బంది చంద్రమౌళి, శారద, రవీందర్, రాకేష్, మంజుల తదితరులు ఉన్నారు.






- మంత్రి, ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరు.. నలుగుతున్న కేడర్
- పరకాల, వరంగల్ తూర్పులో మూడు ముక్కలైన పార్టీ
- రచ్చకెక్కిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి వర్గపోరు
- నామినేటెడ్ పదవుల్లో మంత్రి జోక్యంపై ఎమ్మెల్యే గుర్రు
- ఎమ్మెల్యేల తీరుపై మంత్రుల అసంతృప్తి
- అభివృద్ధి కార్యక్రమాలకు ఉమ్మడి జిల్లా మంత్రులకు ఆహ్వానాలు కరువు
- కానరాని సమన్వయం.. దృష్టిసారించని అధిష్ఠానం

హస్తవ్యస్తం!

7

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

తమది ప్రజాప్రభుత్వమని.. అభివృద్ధి, సంక్షేమమే తమ సర్కారు లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కానీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. నేతల ఆధిపత్య పోరుతో పాటు.. నేతల వర్గాల మధ్య జరుగుతున్న వర్గపోరు తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అభివృద్ధి కోసం ఒకే మాట.. ఒకే బాటలో నడవాల్సిన ప్రజాప్రతినిధులు కుమ్ములాటలకు దిగుతుండటం కార్యకర్త లను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ పరిణామాలతో కేడర్ కూడా నలిగిపోతోంది. ఇటీవల పరకాల, తూర్పు కాంగ్రెస్‌లో పొడచూపిన విభేదాలు తీవ్రరూపం దాల్చి.. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వర్గీయుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి చేరుకున్నాయి. నేతలు ఎవరి దారిన వారు రాజకీయాలు చేస్తుండటం, తమ వర్గాలను పెంచిపోషించుకుంటుండటంతో పాటు ఆధిపత్యం కోసం పోరాటం చేయడం లాంటి వాటితో అభివృద్ధి అటకెక్కుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. దీనికి తోడు ఎమ్మెల్యేలు మంత్రులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని.. దీంతో వారు తమ సొంత నియోజకవర్గాలు దాటి బయట కాలు పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారన్న చర్చ జరుగుతోంది. ఇవన్నీ అధిష్ఠానం దృష్టికి వెళుతున్నా.. ఎందుకు దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు శ్రేణుల నుంచి ఉత్పన్నమవుతున్నాయి.



\- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

క్రైం కార్నర్

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

కాటారం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష పడింది. కాటారం ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం గ్రామానికి చెందిన శ్రీధర్, మహాముత్తారం మండలం కనకనూర్ గ్రామానికి చెందిన నాగభూషణం ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు తేలింది. బ్రీత్ ఎనలైజర్‌లో ఒకరికి బీఏసీ (బ్లడ్ ఆల్కహాల్ కాంటెంట్) 400 పాయింట్లు, మరొకరికి 200 పాయింట్లు చూపించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వారిద్దరిని భూపాలపల్లి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా జేఎఫ్‌సీఎం రాంచందర్‌రావు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. శ్రీధర్‌కు నాలుగు రోజులు జైలు, రూ. వెయ్యి జరిమానా, నాగభూషణంకు రెండు రోజులు జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. దీంతో వారిద్దరిని పరకాల సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై అభినవ్ వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రవ్ కేసులో జైలు శిక్ష పడటం జిల్లాలో ఇదే తొలిసారి అని తెలిపారు.

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిపై కేసు

వెంకటాపురం(నూగూరు), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ తమదేనంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులపై స్థానిక పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్సై తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ తమదేనంటూ నిఖిల్, కిరణ్ అనే వ్యక్తులు అందులో అద్దెకు ఉంటున్న వ్యక్తుల వద్ద నుంచి రూ.2లక్షల 43వేలు వసూలు చేశారు. ఈవిషయంపై భద్రాచలం ఆర్టీసీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల్లో నిఖిల్‌ను రిమాండ్‌కు తరలించగా కిరణ్ పరారీలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వృద్ధుడి బలవన్మరణం



మల్లయ్య మృతదేహం

ఏటూరునాగారం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి కలిగి వృద్ధు డు మృతి చెందిన సంఘటన మండలంలోని రామన్నగూడెంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై తాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రాచకొండ మల్లయ్య (68) భార్య పదేళ్ల క్రితం మృతి చెందింది. దీంతో కూతురు ఉషారాణి ఇంట్లో మల్లయ్య ఉంటున్నాడు. ఇలా బిడ్డ వద్ద ఎన్నాళ్లు బతకాలని మనస్తాపం చెందిన మల్లయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కూతురు ఉషారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య



రాజేందర్ (ఫైల్)

ఏటూరునాగారం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తండ్రి మందలించడంతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... జగదాంపుల రాజేందర్(22) చిన్నతనంతోనే తల్లి మృతి చెందింది. తండ్రి లక్ష్మయ్య కూలినాలి చేసుకుంటుండగా రాజేందర్ మోటార్

మిగతా 8వ పేజీలో...


గురుకులాలకు తాళాలు

అద్దె చెల్లించడం లేదని భవన యజమానుల ఆగ్రహం

భూపాలపల్లిటౌన్/రేగొండ అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గురుకులాల భవనాలకు యజమానులు తాళాలు వేశారు. కొంతకాలంగా అద్దె చెల్లించకపోవడంపై మంగళవారం నిరసన తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మైనారిటీ పాఠశాల, జూనియర్ కళాశాల, మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటికి సుమారు ఏడాది నుంచి ప్రభుత్వం నుంచి ఎలాంటి అద్దె చెల్లించడం లేదు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల యజమానులు ఓ కమిటీని ఏర్పాటు చేసుకొని తమ సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దసరాకు ముందు అద్దె చెల్లిస్తామని సర్కారు హామీ ఇచ్చింది. దసరా గడిచినా ఏ మాత్రం స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి జిల్లాలోని నాలుగు హాస్టళ్లకు తాళాలు వేశారు. భూపాలపల్లి పట్టణంలోని మైనారిటీ పాఠశాలతో పాటు కళాశాలకు, రేగొండలోని జ్యోతిబాపూలే హాస్టల్‌కు తాళాలు వేశారు. భూపాలపల్లిలోని హాస్టళ్ల వద్దకు ఆర్డీవో దేవేందర్ చేరుకొని భవన యజమానులతో చర్చించారు. ఆపై కలెక్టర్ రాహుల్ శర్మ దృష్టి ఈ ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో భవన యజమానులు శాంతించారు. అనంతరం తాళాలు తెరిచారు. రేగొండలో జరిగిన నిరసనపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అద్దెను త్వరలోనే ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో భవన యజమాని హాస్టల్ తాళం తెరిచారు.



రేగొండలోని జ్యోతిబాపూలే పాఠశాలకు తాళం వేస్తున్న బిల్డింగ్ యజమాని



భూపాలపల్లిలోని మైనారిటీ పాఠశాలకు తాళం వేస్తున్న భవన యజమాని

ఏటూరునాగారం గురుకులానికి...

ములుగు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల భవనానికి యజమాని మంగళవారం తాళం వేశారు. గత ప్రభుత్వంలో ఏటూరునాగారానికి మంజూరైన ఈ గురుకులాన్ని కొద్దిరోజులు ములుగు మండలం జాకారం సాంఘిక సంక్షేమ గురుకులం భవనంలో కొనసాగుతోంది. 2017లో మంగపేటకు తరలించారు. అక్కడ గదులు ఇరుకుగా ఉండటంతో 2022లో తిరిగి ములుగు మండలం మల్లంపల్లిలోని ప్రైవేటు బిల్డింగ్‌లోకి మార్చారు. నెలకు రూ.3లక్షల 45వేల చొప్పున అద్దె నిర్ణయించగా ఆరునెలలుగా బకాయిలు పేరుకుపోయాయి. దీంతో పలుమార్లు అడిగిన భవన యజమాని చివరకు తన సహాయకులతో కలిసి మంగళవారం తాళం వేయించారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ అంకయ్య, ఉపాధ్యాయులు గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు ద్వారా కలెక్టర్ దివాకరను కలిశారు. అయితే సాయంత్రం బ్యాంకు అకౌంట్‌లో ఒక నెలకు సంబంధించిన అద్దె జమ కావడంతో యజమాని తాళం తీసేందుకు ముందుకు వచ్చారు.

రామప్పలో వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ ప్రారంభం

- వివిధ రాష్ట్రాల నుంచి 40మంది వలంటీర్ల హాజరు
- కాకతీయుల సంపదను సంరక్షించుకుందామని ములుగు కలెక్టర్ పిలుపు

7



వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ఆయిల్‌పామ్ కాపుకొచ్చే..

- భూపాలపల్లి జిల్లాలో 5 వేల ఎకరాల్లో సాగు
- తొలి విడతలో వెయ్యి ఎకరాల్లో మొక్కలకు గెలలు
- మరో 3-4 నెలల్లో దిగుబడి ఫలితాలు పొందనున్న రైతులు
- అంతర పంటలతోనూ ప్రత్యామ్నాయ ఆదాయం

8



ఉపాధ్యాయ అభ్యర్థులకు కౌన్సెలింగ్

- భూపాలపల్లి జిల్లాలో 212 మందికి పాఠశాలల కేటాయింపు

భూపాలపల్లి టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డీఎస్సీ 2024లో ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం కౌన్సెలింగ్ జరిగింది. జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఈ ప్రక్రియ కొనసాగింది. అన్ని కేటగిరీల అభ్యర్థులు 212 మందికి పాఠశాలలు కేటాయించినట్లు డీఈవో ఎం. రాజేందర్ తెలిపారు. అభ్యర్థులకు ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా పత్రాలు అందజేశారు.

ములుగులో కొనసాగుతున్న ప్రక్రియ

ములుగు (ఆంధ్రజ్యోతి): డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారికి ములుగులోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పోస్టింగ్ కౌన్సెలింగ్ జరిగింది. మంగళవారం ఉదయం 10గంటల నుంచి మొదలవ్వాల్సిన ఈప్రక్రియను రాష్ట్ర అధికారుల సూచన మేరకు తొలుత అత్యవసరంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కొంత ఆందోళనకు గురయ్యారు. కొద్దిసేపటికే మధ్యాహ్నం తర్వాత కౌన్సెలింగ్ జరుగుతుందని అధికారులు చెప్పారు. మండలాల వారీగా ఖాళీలను జాబితాను పరిగణనలోకి తీసుకొని భర్తీ ప్రక్రియ కొనసాగించారు. తొలిరోజు ఆలస్యం కారణంగా మిగిలిన వారికి, గైర్హాజరైన వారికి మరుసటిరోజు కౌన్సెలింగ్ జరుపుతామని డీఈవో పాణిని తెలిపారు.



భూపాలపల్లిలో పాఠశాల కేటాయింపు పత్రాన్ని అభ్యర్థికి అందిస్తున్న అదనపు కలెక్టర్, డీఈవో

బీజేపీని బలోపేతం చేయాలి

రాష్ట్ర సభ్యత్వ నమోదు సహ ప్రముఖ్ మధుసూదన్‌రెడ్డి



దుకాణంలో సభ్యత్వ నమోదు సేకరిస్తున్న మధుసూదన్‌రెడ్డి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 15: జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు సహ ప్రముఖ్, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ములుగులోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రంలో పండుగలా జరుగుతోందన్నారు. ములుగు జిల్లాలో కూడా చురుగ్గా సభ్యత్వ సేకరణను అధికసంఖ్యలో చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారి మీదుగా దుకాణాల వద్ద సభ్యత్వ సేకరణ చేపట్టారు.

ఈకార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపన్న, ములుగు మండల అధ్యక్షుడు గాదం కుమార్, నాయకులు శీలమంతుల రవింద్రచారి, ఏనుగు రవీందర్‌రెడ్డి, జినుకల కృష్ణాకర్‌రావు, భూక్య జవహర్‌లాల్, రవిరెడ్డి, నగరపు రమేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ల ఎంపికకు తుదిరూపు

- తొర్రూరు చైర్మన్‌గా తిరుపతిరెడ్డి పేరు ఖరారు
- కమిటీని ఆమోదించిన మార్కెట్ కార్యదర్శి
- నేడో, రేపో ప్రభుత్వం నుంచి జీవో విడుదల
- మానుకోట మార్కెట్ చైర్మన్ ఎంపిక ఆలస్యం

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లకు చైర్మన్లు, పాలకమండలి సభ్యుల ఎంపిక తుదిదశకు చేరుకుంది. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎంపిక పూర్తయింది. చైర్మన్‌గా అనుమాండ్ల తిరుపతిరెడ్డి పేరు దాదాపు ఖరారైంది. వైస్ చైర్మన్‌గా దంతాలపల్లి మండలం ఆగపేటకు చెందిన గుగులోత్ భట్టునాయక్‌ను ఎంపిక చేశారు. మార్కెట్ కమిషనరేట్ నుంచి స్థానిక జిల్లా మార్కెట్ అధికారి కార్యాలయానికి, ఆ తర్వాత తొర్రూరు మార్కెట్ కార్యాలయానికి కమిటీ లిస్టు విచారణకు రావడంతో అది పూర్తయింది. నేడో, రేపో ప్రభుత్వం నుంచి అధికారికంగా జీవో విడుదల చేయనున్నారు. మహబూబాబాద్ మార్కెట్‌కు చైర్మన్, పాలకమండలి ఎంపిక చేసినా ప్రకటించడంలో కొంత ఆలస్యం జరుగుతుంది.

తొర్రూరు మార్కెట్ కమిటీ ఆమోదం..

తొర్రూరు మార్కెట్ చైర్మన్‌గా చర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల తిరుపతిరెడ్డిని, వైస్ చైర్మన్‌గా దంతాలపల్లి మండ లం ఆగపేటకు చెందిన గుగులోతు భట్టునాయక్, మరికొంతమందిని కమిటీ సభ్యులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రతిపాదిస్తూ మా ర్కెటింగ్ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు నివేదించారు. దాంతో మంత్రి మార్కెట్ కమిషనర్‌కు సిఫారసు చేయడంతో కమిషనరేట్ నుంచి ఈ కొత్త పాలకమండలి సభ్యుల వివరాలు, భూమి ఉందా.. లేదా అనే వివరాలను పరిశీలించాలని కమిషనరేట్ నుంచి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా మార్కెట్ అధికారి శాఖ కార్యాలయానికి చేరింది. దాంతో డీఎంవో తొర్రూరు మార్కెట్ కార్యదర్శికి చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యుల వివరాలను సేకరించి పంపాలని ఆదేశించారు. దాంతో తొర్రూరు మార్కెట్ కార్యదర్శి చైర్మన్, వైస్ చైర్మన్‌లను పరిశీలించి ఆమో దం తెలుపుతూ.. తిరిగి జిల్లా డీఎంవోకు నివేదిక సమర్పించారు. దీంతో మంగళశారం డీఎంవో ఆ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి పేరుతో ఉన్న లిస్టును హైదరాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిషనరేట్‌కు పం పించారు. అక్కడ్నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆమోదంతో ప్రభు త్వం నుంచి నేడో.. రేపో జీవో ఉత్తర్వులు విడుదల కానున్నాయి. కాగా, తిరుపతిరెడ్డి ఎంబీఏ చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా హైదరాబాద్‌లోని పలు కంపెనీల్లో పని చేశారు. ఐదేళ్ల క్రితమే సొంత గ్రామానికి చేరుకుని రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో యశస్వినిరెడ్డి గెలుపునకు తీవ్రంగా కృషి చేశారు. తిరుపతిరెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి సహాయ సహకారాలు ఉండడంతో మార్కెట్ చైర్మన్ ఎంపిక సుగమనం అయింది.

మహబూబాబాద్ చైర్మన్ ఎంపిక..

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సీరోలుకు చెందిన ఇస్లావత్ సుధాకర్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ వద్ద మీడియా ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారు. దాంతో సుధాకర్‌నే మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా మహబూబాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త మదన్‌గోపాల్‌లోయతో పాటు మరికొంత మంది సభ్యులను డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్‌తో పాటు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ప్రతిపాదించారు. అయితే కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ ఎంపిక పట్ల అలగడంతో కొద్దిగా కమిటీని ప్రకటించేందుకు ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. మిగతా మార్కెట్ కమిటీ కంటే మహబూబాబాద్ మార్కెట్ కమిటీనే ముందుగా ప్రకటిస్తారనుకున్నప్పటికీ కొద్దిగా ఆలస్యం జరుగుతోంది. ఏది ఏమైనా దీపావళిలోపే మార్కెట్ చైర్మన్‌గా సుధాకర్, వైస్ చైర్మన్‌గా మదన్‌గోపాల్ లోయను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. కాగా, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా గంటా సంజీవరెడ్డితో పాటు మరికొంతమందిని పాలకమండలి సభ్యులుగా ఎంపిక చేసిన సం గతి తెలిసిందే. వేం నరేందర్‌రెడ్డికి అనుయాయులుగా ఉన్న గంటా సంజీవరెడ్డిని తిరిగి మార్కెట్ చైర్మన్‌గా ఆగమేఘాలపై ప్రభుత్వం నుంచి ముం దుగానే జీవో విడుదల చేయడం గమనార్హం.



తొర్రూరు మార్కెట్ కార్యాలయం
తిరుపతిరెడ్డి

రేపటితో ముగియనున్న డిగ్రీ సెమిస్టర్ ఫీజు

కేయూ క్యాంపస్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని నిర్వహించనున్న డిగ్రీ మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబరు 17 వరకు చెల్లించుకోవాలని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం.తిరుమలదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుంతో అక్టోబరు 25 వరకు ఫీజు చెల్లించుకునే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

అంతర్జాతీయ సదస్సుకు శంకర్ ఎంపిక

కేయూ క్యాంపస్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగం స్కాలర్ అంకిళ్ల శంకర్ రాజస్థాన్‌లో జరిగే 61 ఆల్ ఇండియా రాజనీతిశాస్త్ర సదస్సుకు ఎంపికయ్యారు. పంచాయతీరాజ్ అమలులో భాగంగా 'స్థానికసంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ మహిళలల భాగస్వామ్యం' అనే అంశంపై శంకర్ పరిశోధన పత్రాన్ని సదస్సులో చదువుతారు. రాజస్థాన్‌లోని బికనీర్ ప్రాంతంలోని మహారాజా గంగాసింగ్ వర్సిటీలో అక్టోబరు 18, 19 తేదీల్లో సదస్సు నిర్వహించనున్నారు. ఎస్సీ ఎస్టీ మహిళ ప్రతినిధులు రాజకీయ ప్రస్థానం, ఎదుగుదల తదితర కీలకమైన అంశాలపై చర్చించి మార్గనిర్దేశనం చేసే అవకాశం ఉందని స్కాలర్ శంకర్ పేర్కొన్నారు.

20న ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాలబాలికల ఖోఖో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 28 నుంచి 30 వరకు మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల విభాగంలో నిర్వహించనున్న ఖోఖో ఎంపిక పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు తమ ఒరిజినల్ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో 20న జేఎన్ఎస్ ఉదయం 8 గంటలకు రిపోర్టు చేయాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ 9849210746 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలి

వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్

ఖిలావరంగల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఉన్నత వర్గాల అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ పిలుపునిచ్చారు. మంగళవారం శివనగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల సమాఖ్య ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పరిశ్రమల శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీల పేరున రైస్ మిల్లులు స్థాపించి, ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీల ద్వారా కోట్లాది రూపాయలను ఉన్నతవర్గాలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు.

ఎస్సీ, ఎస్టీలకు తమ పేరున 51 శాతం భాగస్వామ్యంతో పరిశ్రమలు ఉన్నాయనే విషయం తెలియకుండా దోపిడీ చేస్తున్నారన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా లభించిన వివరాల ప్రకారం కేవలం ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల కులం సర్టిఫికెట్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 40 రైస్ మిల్లులున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలకు 51శాతం భాగస్వాములుగా చూపి, ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలు 100 శాతం భూమి, భవన నిర్మాణ స్టాంప్ డ్యూటీ, 35 శాతం భూమి విలువలో, 25 శాతం ల్యాండ్ కన్వర్షన్ చార్జిల సబ్సిడీ, 100 శాతం వ్యాట్, ఆదాయ పన్ను రాయితీ, రుణాలు కేవలం పావలా వడ్డీ, 10శాతం మెషినరీ వాల్యూ సబ్సిడీ, తదితర వాటి ప్రభుత్వధనాన్ని స్వాహా చేస్తున్నారన్నారు. 51 శాతం వాటాదారుగా ఉన్న ఎస్సీ, ఎస్టీలు వాస్తవంగా ట్రాక్టర్, మిల్లు ఆపరేటర్లుగా ఉంటున్నారన్నారు. ఇలాంటి అక్రమాలను ప్రభుత్వం గుర్తించి ఉన్నత వర్గాలకు మిల్లులను చెందకుండా తగిన జాగ్రత్త వహించాలన్నారు.

ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాది, సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం యశ్వంత్‌కుమార్, న్యాయ వాదులు రంగరాజు ఆనంద రావు, రాయబారపు భిక్షపతి, బండి అనిల్‌కుమార్, శ్రీనివా సులు, సభ్యులు కార్తీక్, రాజే ష్, జానీ, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

నెల్లికుదురు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాల్లో చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. తొర్రూరు మండలం సోమారపుకుంట తండా శివారు తులస్య తండాకు చెందిన బానోత్ నవీన్ మండలంలోని చిన్నముప్పారం, రాజులకొత్తపల్లి, తొర్రూరు మండలం దబ్బతండ, సోమారం గ్రామాల్లో ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీ చేసిన ఒక ఐఫోన్, యమహా బైక్‌ను చోరీచేసి తిరుగుతుండగా నెల్లికుదురులో పట్టుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శిపై దాడి కేసు

గూడూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అయోధ్యపురం గ్రామపంచాయతీ కార్యదర్శి అజ్మీరా కోటేశ్వర్‌పై దాడి, దూషించిన కేసు నమోదు చేసినట్లు సీఐ బాబురావు మంగళవారం తెలిపారు. సోమవారం రాత్రి అయోధ్యపురంలో ఇదే మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండాకు చెందిన బోడ బాలుతో కోటేశ్వర్‌కు వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో తనను దూషించి, కొట్టినట్లు కోటేశ్వర్‌పై బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కొత్త టీచర్లకు నియామక కౌన్సెలింగ్ షురూ


కుర్చీలు ఏర్పాటు చేయకపోవడంతో నేలపైనే కూర్చొన్న కొత్త టీచర్లు


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

- వరంగల్ డీఈవోతో ఉపాధ్యాయ సంఘాల వాగ్వాదం
- హనుమకొండ జిల్లాలో ఏర్పాట్లు చేయడంలో డీఈవో విఫలం

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ-2024లో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగ్‌ల కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం నాటకీయ పరిణామాల మధ్య ప్రారంభమైంది. ఉదయం ప్రారంభం కావాల్సిన కౌన్సెలింగ్ ప్రక్రియ తొలుత వాయిదా పడినట్లు విద్యాశాఖాధికారులు కొత్త టీచర్లకు సమాచారం అందించారు. మధ్యాహ్నం విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించాలనే ఆదేశాలు రావడంతో ఆగమేఘాల మీద వరంగల్ జిల్లా విద్యాశాఖ యంత్రాంగం జిల్లా జడ్పీ సమావేశ మందిరంలో, హనుమకొండ జిల్లా విద్యాశాఖ యంత్రాంగం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాట్లు చేశారు. మొత్తానికి కొత్త పంతు ళ్లకు కొంత సేపు టెన్షన్ తప్పలేదు. హనుమకొండ జిల్లాలో అభ్యర్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోగా ఉపాధ్యాయ సంఘాల నేతలు డీఈవో దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం, ఏర్పాట్లు చేయకపోవడాన్ని నేతలు తప్పుబట్టారు. వరంగల్ జిల్లా లో వేకెన్సీ లిస్టులు ప్రదర్శించకుండానే కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించడాన్ని ఉపాధ్యా య సంఘాలు తప్పుబట్టాయి. కొద్దిసేపు వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్‌తో ఉపాధ్యాయ సంఘాల నేతలు వాగ్వాదానికి దిగారు. హనుమకొండలో కొత్తగా ఎంపికైన 169 మంది టీచర్లకు పాఠశాలల్లో పోస్టింగ్‌లను కేటాయించారు. కాగా, వారు బుధ వారం రోజు ఆయా పాఠశాలల్లో చేరాల్సిందిగా డీఈవో వాసంతి ఆదేశించారు. ఇక వరంగల్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ల విభాగంలో సోషల్ మినహా మిగతా సబ్జెక్టుల్లో 80 మంది ఉపాధ్యాయులు పాఠశాలల్లో పోస్టులను కేటాయించారు.

డీఈవో తీరుపై అసహనం

కౌన్సెలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయడంలో డీఈవో వాసంతి పూర్తిగా విఫలమైనట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండిపడ్డారు. కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులకు కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేయకపోవడాన్ని డీఈవో వాసంతి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభ్యర్థులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని టీపీటీఎఫ్ నాయకులు డీఈవో వాసంతి దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపవోడంతో అభ్యర్థులు సమావేశ మందిరం బయటనే నేలపై కూర్చొని వారి పనులు చేసుకుంటూ అధికారులపై వారు సైతం అసహనం వ్యక్తం చేశారు.

విద్యాశాఖాధికారులపై ఉపాధ్యాయ సంఘాల అసహనం

పోస్టింగ్‌లకు సంబంధించిన వేకెన్సీ లిస్టులను బహిర్గతం చేయకుండానే పోస్టులను కేటాయించడంపై ఉపాధ్యాయ సంఘాలు అసహనం వ్యక్తం చేశాయి. వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్‌తో టీపీటీఎఫ్, డీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు కొంత సేపు వాగ్వాదం చేశారు. ఖాళీ లిస్టులు ప్రదర్శించకుండా పోస్టులను ఎలా కేటాయిస్తారని వారు డీఈవోను ప్రశ్నించారు. డీఈవో తీరుపై వారు అసహనం వ్యక్తం చేశారు.

హామీలను అమలు చేయాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య భవనం నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా తహసీల్ ఆఫీస్ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ... భూయజమానులకు వర్తించే అన్ని సబ్సిడీ పథకాలను కౌలు రైతులకు వర్తింపజేయాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలో జీవో నెంబరు 58, 59 ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారందరికీ హక్కు పత్రాలివ్వాలని డిమాండ్ చేశారు. గార్ల, మద్దివంచ గ్రామాల మధ్య పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, హెచ్ లింగన్న, వెంకటేశ్వర్లు, సక్రూ, లింగన్న, సాయిలు, యాకయ్య, సామ పాపయ్య, భరత్, లక్ష్మయ్య, కోటేష్, గణేష్, అనిత, కల్పన, పుష్ప, యాకాంరం, మామిడి వెంకన్న పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదు అందజేత

బాలసముద్రం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ వ్యక్తి పోగొట్టుకున్న నగదు, విలువైన కార్డులను ఆర్టీసీ సెక్యూరిటీ పోలీస్ సిబ్బంది బాధితుడికి అందజేశారు. మంగళవారం ఆర్టీసీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ఆరె సాగర్ అనే వ్యక్తి ఉదయం 6 గంటలకు బస్టాండ్ ప్రాంగణంలో డబ్బులు, విలువైన వస్తువులు ఉన్న కవర్‌ను బస్‌స్టేషన్‌లోని 3వ నెంబర్ ప్లాట్‌ఫాం వద్ద మరిచిపోయాడు. ప్రయాణికుడు మరిచిపోయిన కవరును అక్కడ డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్ ఎ. నవీన్ పరిశీలించి అందులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా పోగొట్టుకున్న ప్రయాణికుడికి ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ బి.రవి ద్వారా అందించినట్లు వారు తెలిపారు.

రెండో రోజు కొనసాగిన ప్రైవేటు కళాశాలల నిరసన

నేడు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట శాంతియుత ఆందోళన

కేయూ క్యాంపస్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, బంద్ రెండో రోజు మంగళవారం సాగింది. కళాశాల తాళాలు తీయకుండానే బ్యానర్లు ప్రదర్శించి తమకు రాష్ట్రప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించాలని నిరసనలు చేపట్టారు. హనుమకొండలోని ఏకశిల పార్కులో ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు పబ్బతి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బుధవారం ఏకశిల పార్కు నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు శాంతియుతంగా ర్యాలీ, నిరసన ప్రదర్శనలు చేపడుతామని వెల్లడించారు. తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలల యాజమాన్యాలు రేపటి నిరసన కార్యక్రమాలకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వృద్ధుడి ఆత్మహత్య

శంభునిపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మామునూరు సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మామునూరు గ్రామానికి చెందిన సింగారపు కుమారస్వామి (67) గతంలో కిరోసిన్ డీలర్‌గా పనిచేసేవాడు. ప్రభుత్వం కిరోసిన్ డీలర్లను రద్దు చేయగా బకాయిలు రాక, ఉపాధి లేక కుమారస్వామి ఆర్థిక ఇబ్బందులతో సతమతం అయ్యేవాడు. అనారోగ్యంతో వైద్య ఖర్చులకు డబ్బులు లేక బాధపడేవాడు. రెండు రోజుల కిందట కుటుంబసభ్యులు బంధువుల ఇంటికి వెళ్లగా కుమారస్వామి మంగళవారం సజ్జకు ఉన్న ఇనుప కడ్డీకి చున్నీతో ఉరివేసుకున్నాడు. ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. కుమారస్వామి భార్య గతంలోనే మృతి చెందగా కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడి కుమారుడు సింగారపు మధు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

మడికొండ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో క్షణికావేశానికి లోనై ఓవ్యక్తి మంగళవారం రైలుకింద పడి ఆత్మహత్యాయత్నం చేశాడు. సకాలంలో స్పందించిన పోలీసులు ప్రాణాన్ని కాపాడారు. మడికొండ, ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మదనపల్లికి చెందిన రాసమల్ల రమేష్ హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. దసరా పడుగకు ఇంటికి రాగా, ఇంట్లోవాళ్లతో జరిగిన గొడవతో తీవ్రమనస్తాపం చెందాడు. తాను చనిపోతుపుతున్నానంటూ ఓ సెల్ఫీ వీడియో తీసి వాట్సాప్ ద్వారా కుటుంబ సభ్యులకుచేరవేసి మడికొండలోని అయోధ్యపురం రైల్వేగేట్ వద్ద రైలు పట్టాలపైకి వెళ్లాడు. 100 డయల్ ద్వారా సమాచారం అందుకున్న బ్లూకోల్ట్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రామనాథం, కానిస్టేబుల్ వాసు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని రమేష్‌ను రక్షించారు. అతడి బంధువులను పిలిపించి రమేష్‌కు, బంధువులకు ఇన్‌స్పెక్టర్ కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

మహిళా కానిస్టేబుల్ మృతి

హసన్‌పర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ మహిళా కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన మంగళవారం పెంబర్తిలో చోటు చేసుకుంది. నల్లబెల్లి పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన జోరుక కుమారస్వామి - రాజేశ్వరి దంపతులకు ముగ్గురు సంతానం. కుమారస్వామి ఓ సైకిల్ షాపులో పని చేస్తుండగా భార్య రాజేశ్వరి, పెద్ద కుమారుడు వరుణ్ ఇంటి వద్దే ఉంటారు. ఇటీవల పెద్ద కుమారుడు వరుణ్‌కు వివాహం కాగా, ఏ పనీలేకుండా భార్యాభర్తలు ఇద్దరు ఇంటి వద్దే ఉంటున్నారు. రెండో కుమారుడు ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కూతురు ధరణి 2020లో పోలీసు కానిస్టేబుల్‌గా నియామకమైంది. ధరణి ఇటీవలే పరకాల పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేసి నల్లబెల్లి పోలీసుస్టేషన్‌కు బదిలీ కాగా, అక్కడే పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోనే ఉంటోంది. వీరి కుటుంబంలో కొద్దికాలంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఇటీవలే పెద్ద సోదరుడు వరుణ్‌కు వివాహం కాగా, భార్యతో పాటు ఇంటి వద్దే ఉండడం ఆమెను మనస్థాపానికి గురి చేసింది.


ధరణి (ఫైల్)


అంతేకాకుండా తనకు వివాహం చేయకుండా సోదరుడికి వివాహం చేయడంతో ధరణి మరింత ఆలోచనలో పడింది. ఓ వైపు కుటుంబ స్థితిగతులు, ఇంటి ఆర్థిక పరిస్థితులు, మరోవైపు వివాహం కాకపోవడంతో మనస్థాపం చెందిన ధరణి ఈ నెల 13వ తేదీన నల్లబెల్లి పోలీసు హెడ్‌క్వార్టర్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. విషయం తెలిసిన స్థానికులు ధరణిని అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. దీంతో మంగళవారం చికిత్స పొందుతూ ధరణి మృతి చెందినట్లు నల్లబెల్లి ఎస్సై తెలిపారు. ధరణి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నల్లబెల్లి ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ ధ్యేయం

రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి


ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేస్తున్న పీఆర్టీయూ ప్రతినిధులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ-టీఎస్ ధ్యేయమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. రాబోయే వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని కంకరబోడ్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ-టీఎస్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ తాను త్వరలో జరగబోయే వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో పీఆర్‌టీయూ -టీఎస్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. గత 52 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా పీఆర్‌టీయూ నిలిచిందని చెప్పారు. కౌన్సిలింగ్ విధానం, 010 పద్దుద్వారా వేతనాలు, హైస్కూళ్లలో ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్‌లకు ప్రత్యేక స్కూల్ అసిస్టెంట్‌లను సాధించిన ఘనత పీఆర్‌టీయూదని పేర్కొన్నారు. గత జూన్ లో జరిగిన బదిలీ, పదోన్నతుల్లో 21 వేలమంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 30వేలమందికి ఉపాధ్యాయులు బదిలీలు కావడానికి సంఘం ఎంతో కృషి చేసిందని తెలిపారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులంతా సంఘాల కతీతంగా ఈప్రాంత వాసినైనా తనకు మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంకా బద్రినారాయణ, మిర్యాల సతీష్‌రెడ్డి, బి.గీత, వై.ఉమాదేవి, కళ్లెం వెంకటరెడ్డి,కాపరబోయిన సుజాత, పాఠశాల హెచ్‌ఎం మాలోతు కోట్యా పాల్గొన్నారు.


హనుమకొండ బాలసముద్రంలో ఏర్పాటు చేసిన ఈఫిల్ టవర్


హనుమకొండ పెట్రోల్ పంపు వద్ద


కాజీపేట జంక్షన్‌లో


వరంగల్ ఏసీఎస్ఎం క్లబ్ వద్ద హ్యాండ్ ఫౌంటెన్

ఉట్టిపడుతున్న సృజనాత్మకత

నగరం సిగలో సుందర రూపాలు

హనుమకొండ, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి) : నగర సుందరీకరణపై దృష్టి పెట్టిన వరంగల్ నగరపాలక సంస్థ కూడళ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా గ్రేటర్ పరిధిలోని పలు కూడళ్లలో కళాఖండాలను ఏర్పాటు చేస్తోంది. నిత్యం రద్దీగా ఉండే నాలుగు కూడళ్ల మధ్య సృజనాత్మకతతో ఏర్పాటు చేస్తున్న ఈ కళాఖండాలు చూపరులను విశేషంగా ఆకర్శిస్తున్నాయి. అంతేకాదు ఒక్కో కళాఖండం అంతర్లీనంగా ఒక్కో సందేశం ఇస్తున్నాయి. కాజీపేట జంక్షన్‌లో ఒక పక్క గమ్యస్థానాలను చేరేందుకు హడావుడిగా వెళుతున్న ప్రయాణికులకు.. ఆ పక్కనే కుర్చీపై సేద తీరుతున్న వ్యక్తి శిల్పాలు ఆకట్టుకుంటున్నాయి. హనుమకొండ ఎక్సయిజ్ కాలనీ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఐఫిల్ టవర్ నిజమైన టవర్‌లాగే కనువిందు చేస్తోంది. వరంగల్ పబ్లిక్ గార్డెన్ దగ్గర జంక్షన్‌లో భూమి నుంచి పొడుచుకువచ్చిన హస్తం శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీక ఉంది. మరో జంక్షన్‌లో కొమ్మలపై వాలినట్టు ఉన్న సీతాకోక చిలుకలు కళాత్మకతకు అద్దం పడుతున్నాయి.. హనుమకొండ పెట్రోల్ బంక్ జంక్షన్ సమీపంలో టీటీడీ కళ్యాణ మండపం ఉండడంతో ఆ జంక్షన్‌లో శంఖం శిల్పాన్ని ప్రతిష్ఠించారు. ఇంకా పలు చోట్ల ఇలాంటి శిల్పాలనే ఏర్పాటు చేశారు. ఈ అందమైన కళారూపాలు ఓరుగల్లు చారిత్రక వైభవాన్ని, సాంస్కృతిక నేపథ్యాన్ని చాటుతున్నాయి.

ఫొటోలు: 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హనుమకొండ

'హస్త'వ్యస్తం!

మంత్రి, ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరు.. నలుగుతున్న కేడర్

పరకాల, వరంగల్ తూర్పులో మూడు ముక్కలైన పార్టీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

నేతల ఆధిపత్య పోరు.. వర్గాల మధ్య వివాదాలు.. గ్రూపు తగాదాలకు కేరాఫ్‌గా మారింది కాంగ్రెస్. తమ మార్క్ రాజకీయాల కోసం నేతల వ్యవహరిస్తున్న తీరు.. వేస్తున్న ఎత్తుగడలతో క్యాడర్ నలిగిపోతోంది. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే.. నేతలు మాత్రం నియోజకవర్గాల్లో తమ వర్గాలను పెంచిపోషించుకునే పనిలో నిమగ్నమయ్యారనే చర్చ జరుగుతోంది. అభివృద్ధి కోసం ఏకతాటిపై నిలవాల్సిన ప్రజాప్రతినిధులు ఆధిపత్యం కోసం రచ్చకెక్కుతున్నారనే అపవాదును మూట కట్టుకుంటున్నారు. ఫలితంగా ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదే అనే తరహా రాజకీయాలతో వార్తల్లో నిలుస్తున్నారన్న చర్చ జరుగుతోంది. ఫలితంగా అభివృద్ధి అటకెక్కుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరుసగా జరుగుతున్న రాజకీయ సంఘటనలపై అధిష్ఠానం మౌనం వీడటం లేదనే అసంతృప్తిలో కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

పరకాల, తూర్పు కాంగ్రెస్‌లో విభేదాలు

రాష్ట్ర కాంగ్రెస్‌లో పరకాల రాజకీయాలు హట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వర్గీయుల మధ్య పచ్చగడ్డి వేస్తే క్షణాల్లో బూడిదవుతోంది. మూడు పర్యాయాలు పరకాల నుంచి ప్రాతినిధ్యం వహించిన సురేఖకు నియోజకవర్గంలో మంచి క్యాడర్ ఉంది. ఈ క్రమంలోనే మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి మధ్య వర్గవిభేదాలు రచ్చకెక్కుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పరకాలలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ రాకుండా సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని కొండా అనుచరులు సమావేశంలో రభస సృష్టించటం.. వారిపై పార్టీ బహిష్కరణ వేటు వేయడంతో విభేదాలు మొదలయ్యాయి. ఆ తరువాత ఏప్రిల్ 7వ తేదీన కొనాయిమాకులలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అనుమతికి దరఖాస్తు చేశారనే నెపంతో కొండా మురళీ అనుచరుడు భరత్‌పై రేవూరి వర్గం చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఇలా క్రమంగా పెరుగుతున్న విభేదాలు మే 7వ తేదీన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డితో మంత్రి సురేఖ మట్లాడిన ఆడియో ఒకటి సోషల్ మీడియాకెక్కింది. దీంతో మంత్రి, ఎమ్మెల్యేల మధ్య విభేదాలు తీవ్రమయ్యాయనే చర్చ మొదలైంది. ఇటీవల దసరా వేడుకల్లో ఎమ్మెల్యే ఫొటోలు ఫ్లెక్సీలో పెట్టలేదనే కారణంతో మొదలైన లొల్లి స్వయంగా మంత్రి సురేఖ గీసుకొండ పోలీస్ స్టేషన్ వెళ్లటం.. ఎస్‌హెచ్‌వో సీట్లో కూర్చోవటం తదితర సంఘటనలతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కొండా, రేవూరితో పాటు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి వర్గం కూడా బలంగా ఉండటంతో పరకాల రాజకీయాలు ఉద్రిక్తంగా మారుతున్నాయి. అలాగే వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి మంత్రి సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఇక్కడ కూడా కాంగ్రెస్ మూడు ముక్కలుగా చీలింది. ఇప్పటికే కొండా వర్గం బలంగా ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ గూటికి చేరారు. మంత్రి సురేఖతో కనీసం చర్చించకుండానే అధిష్ఠానం సారయ్యను పార్టీలో చేర్చుకున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. దీంతో కొండా వర్గంతో సారయ్య వర్గానికి విభేదాలు ముదరటంలోనే గత ఆగస్టు 22వ తేదీన పోచమ్మమైదాన్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ దమ్ముంటే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని, గతంలో తాను పార్టీ మారినప్పుడు బీఆర్ఎస్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని, రాజీనామా చేసి దమ్ముంటే మళ్లీ గెలువాలని చేసిన సవాల్ పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. ఇప్పటికి ఎమ్మెల్సీ, మంత్రి వర్గీయుల మధ్య గ్యాప్ భారీగా పెరగటంతో నిప్పు, ఉప్పులా కాంగ్రెస్‌లో చిటపట అంటుంది. అలాగే మేయర్ గుండు సుధారాణి కూడా తూర్పు ప్రాంతమే కావటంతో ఆమె కూడా తన వర్గాన్ని బలోపేతం చేస్తుండటం వరంగల్ తూర్పు కాంగ్రెస్ మూడు ముక్కలైందనే చర్చ నడుస్తోంది.



మంత్రులకేదీ ఆహ్వానం?

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం ఇచ్చారు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా ఉన్నప్పటికి వారి సొంత నియోజకవర్గం దాటి పొరుగు నియోజకవర్గాల్లో కూడా మంత్రులు కాలు పెట్టడం లేదనే చర్చ పార్టీలో జోరుగా సాగుతోంది. అయితే ఎమ్మెల్యేలు ఎవరు కూడా మంత్రులకు అంతగా ప్రాధాన్యం ఇవ్వటం లేదనే చర్చ ఉంది. అప్పుడప్పుడు వస్తున్న ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాత్రం అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. కానీ, సొంత జిల్లా మంత్రులకు మాత్రం ఆహ్వానం లేదనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల నర్సంపేట మెడికల్ కాలేజీని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే నుంచి ఎలాంటి ఆహ్వానం లేదని ప్రచారం జరుగుతుండగా.. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క దూరంగా ఉన్నారు. మరో మంత్రి కొండా సురేఖ హాజరైనా అంటీముట్టనట్టుగా ఉన్నారనే చర్చ జరిగింది. ఆగస్టు 3వ తేదీన భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం గుట్టల్లో ఇండస్ట్రీయల్ పార్కుకు శంకుస్థాపన చేశారు. అయితే ఈ కార్యక్రమానికి మంత్రి సురేఖ హాజరుకాలేదు. సురేఖకు ఆహ్వానం లేకపోవటం వల్లే హాజరు కాలేదనే ప్రచారం జరిగింది. మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో జరిగే కార్యక్రమాలకు కూడా మంత్రులకు ఆహ్వానం ఉండటం లేదని చర్చ జరుగుతోంది. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగిన ఇతర జిల్లాల మంత్రులకు ఉన్నంత ప్రాధాన్యం.. సొంత జిల్లా మంత్రులకు దక్కటం లేదనే చర్చ జరుగుతుంది. ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య దూరం పెరుగుతున్నప్పటికి, పార్టీలో సమన్వయం లేకపోయినప్పటికి కాంగ్రెస్ అధిష్ఠానం చక్కదిద్దేందుకు రంగంలోకి ఎందుకు దిగటం లేదనే చర్చ జరుగుతోంది.

నామినేటెడ్ పదవుల రచ్చ..

కాంగ్రెస్ అధికారంలోకి రావటంలో ఎంతో కీలక పాత్ర పోషించిన క్యాడర్‌కు నేతల మధ్య విభేదాలు శాపంగా మారుతున్నాయనే ఆందోళనలో ఉన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలంటే ద్వితీయ శ్రేణి నేతలకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టాల్సి ఉంది. అయితే దేవాదాయశాఖ మంత్రిగా సురేఖ ఉండటంతో కీలకమైన దేవాలయాలకు తమ అనుచరులను చైర్మన్లుగా నియమించేందుకు కసరత్తు చేస్తున్నారనే ప్రచారంతో ఎమ్మెల్యేలు గుర్రుగా ఉన్నారు. వరంగల్ నగరంలో చారిత్రత్మక భద్రాకాళి దేవాలయ కమిటీ చైర్మన్ పదవి కోసం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తన అనుచరుడి పేరును ప్రతిపాదించగా, మంత్రి కొండా సురేఖ తమ ముఖ్య అనుచరుడికి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టేందుకు సిద్ధమయినట్లుగా సమాచారం. దీంతో తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని అధిష్ఠానం వద్ద ఆయన ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. వర్ధన్నపేట నియోజకవర్గంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ పదవి విషయంలోనూ మంత్రి, ఎమ్మెల్యే మధ్య విభేదాలు నెలకొన్నట్టు ప్రచారం జరుగుతోంది. పరకాలలో కూడా పలు ఆలయాలకు కమిటీల విషయంలో ఎమ్మెల్యే, మంత్రి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని సమాచారం. దీంతో తమ నియోజకవర్గంలో మంత్రులు జోక్యం తగ్గించాలని డిమాండ్ చేస్తు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షిలను మంగళవారం హైదరాబాద్‌లో కలిసినట్లుగా సమాచారం. మొత్తంగా నామినేటెడ్ పదవుల భర్తీలో మంత్రి సురేఖతో కొందరు ఎమ్మెల్యేలకు విభేదాలు రావటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.



దేహానికి.. వెన్నెముక

నేడు ప్రపంచ వెన్నెముక దినోత్సవం



ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న వెన్ను సమస్యలు

గంటల తరబడి కూర్చుని పనిచేసే వారిలోనే అధికం

చిట్కాలు పాటిస్తే ఉపశమనం పొందే అవకాశం

వరంగల్ మెడికల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : వెన్నెముక.. మన దేహానికి ఇదే ఆధారం. నేటి తరం వారిలో ఎంతో మంది వెన్నెముక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే వారు. విధినిర్వహణలో భాగంగా గంటల తరబడి కూర్చుని పని చేయడం, ఎక్కువ సమయం వాహనాలు నడపడం లాంటివి సమస్యలకు కారణమవుతున్నాయి. ఇంతకు ముందైతే పొలం పనులు చేసుకునే రైతులు.. బరువులు మోసే కూలీలు నడుం నొప్పి బారిన పడేవారు. కానీ ఇప్పుడు నముడు నొప్పో, మెడనొప్పో రాని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి లేరంటే అతిశయోక్తి కాదు. నడుము నొప్పి ఇప్పుడు సర్వసాధారణమైంది. వెన్నెముకను ఆరోగ్యంగా ఉంచుకోవడం, పని చేసే సమయంలో కొన్ని చిట్కాలు పాటించడంతో ఈ సమస్యకు దూరంగా ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. నేడు ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.

- ఎక్కువ సేపు కూర్చుని ఉండడం, కూర్చునే విధానం సక్రమంగా లేకపోవడం లాంటివన్నీ సమస్యలకు కారణాలు. కూర్చున్నా, నిల్చున్నా వెన్ను నిటారుగా ఉంచాలి. ఎక్కువ సమయం కూర్చోవాల్సి వస్తే వీపు వెనుక ఏదైనా సపోర్టు ఉండాలి. గంటకోసారి లేచి అటూ ఇటూ నడవాలి. లేదంటే సమస్య తీవ్రమై శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుత డిజిటల్ యుగంలో చాలా మంది కంప్యూటర్ల వద్ద ఎక్కువ గంటలు పని చేస్తుంటారు.
- ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా నడుమునొప్పి, వెన్నునొప్పి వస్తున్నాయి. ఇందుకు యువత జీవనశైలి కారణమైతే.. చిన్న పిల్లల్లో నడుము నొప్పి రావడానికి కారణం మాత్రం స్కూల్ బ్యాగులే. కొందరు పిల్లలకు పుట్టుకతోనే ఎముక సమస్యలు ఉండడం వల్ల కూడా ఈ నొప్పులు రావొచ్చు. సాధారణంగా స్పైన్ ఫ్యూజన్స్ ఏర్పడి ఇలాంటి సమస్యలు వస్తాయి. ఇక వయసు పెరిగిన వాళ్లలో ముఖ్యంగా ఆడవాళ్లలో కాల్షియం తగ్గిపోయి అస్టియోపోరాసిస్ సమస్య వస్తుంది. దీని వల్ల నడుము నొప్పి, కీళ్లనొప్పులు వస్తాయి. మెనోపాజ్ దాటిన వారిలో ఈ నొప్పులు సాధారణంగా కనిపిస్తాయి. గుంతల రోడ్లు, ముందుకు వంగి నడిపే వాహనాలతో డిస్క్ సమస్యలను వస్తున్నాయి. కూలీపని చేసేవాళ్లు, బరువులు మోసే వాళ్లలో ఎక్కువ. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఎప్పుడూ కూర్చనే పని చేయాలి కాబట్టి వీళ్లలో మెడనొప్పి ఎక్కువ. మోనోపాజ్ దశకు చేరిన మహిళల్లో కూడా నడుము నొప్పి సమస్య ఎక్కువగా ఉంటుంది.

నడుమునొప్పి లక్షణాలు

కూర్చున్నప్పుడు, లేచినప్పుడు, పనులు చేసినప్పుడు నడుము నొప్పి వస్తూ పోతూ ఉంటుంది. ఇందుకు కారణం నడుం కండరాలు బలహీనంగా ఉండడం. ఇలాంటప్పుడు వైద్యులను సంప్రదించి మూడు నాలుగు రోజులు మందులువాడి వ్యాయామం చేస్తే తగ్గుతుంది. ఆ తర్వాత కూర్చుని లేచేప్పుడు, ఎక్కువసేపు నడినప్పుడు, ఎక్కువ సేపు కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు నొప్పి ఉంటుంది. దాని తీవ్రత పెరుగుతుంది. నిర్లక్ష్యం చేస్తే సయాటికా నొప్పిగా మారుతుంది. కండరం పట్టేడయం (మజిల్ స్పాజ్) వల్ల నొప్పి తీవ్రమవుతుంది. దీనికి రెండు కారణాలుంటాయి. నడుం కండరం సంకోచించి అలాగే ఉండిపోవడం ఒక కారణం. పడుకున్నప్పుడు, విశ్రాంతి సమయంలో నొప్పి తగ్గుతుంది. ఇలాంటప్పుడు ఏ పని చేసినా, నిల్చున్నా, నడిచినా నొప్పే ఉంటుంది. పడుకుంటే మాత్రం తుగ్గుతుంది. ఇప్పుడు కూడా మూడు నాలుగు రోజులు మందులువాడి, ఫిజియోథెరపీ చేస్తే తగ్గుతుంది. ఇక డిస్క్ చిరిగిపోయి దాని నుంచి రసాయనాలు విడుదలవడం వల్ల కూడా మజిల్ స్పాజ్మ్ అవుతుంది. చివరగా నడుం నుంచి కాళ్లకు నొప్పి పాకుతుంది. దీనిని సయాటిక అంటారు. దీనికి మరో కారణం రడిక్యులైటిస్. రసాయనాలు నరం మూలాన్ని ఇరిటేట్ చేసి నొప్పి కలిగిస్తాయి. దాంతో ఇది కాలికి పాకుతుంది. సయాటిక ఉన్నవాళ్లకు ఎడ్ ఫ్లాగ్ సంకేతాలు కనిపిస్తే ఎంఆర్ఐ చేసి వెంటనే సర్జరీ చేయాల్సి ఉంటుంది.

వెన్నెముక ఆరోగ్యానికి చిట్కాలు..

వెన్నెముకపై ఒత్తిడి తగ్గించుకోవాలి. కూర్చునేందుకు అనువైన కుర్చీని ఉపయోగించాలి. నడుము కింద, మెడ ఒత్తిడిని నివారించడానికి కంప్యూటర్ మానిటర్ కంటి స్థాయిలో ఉంచుకోవాలి. కీబోర్డు, మౌస్ సౌకర్యంగా ఉండేలా సర్దుబాటు చేసుకోవాలి. సరైన భంగిమలో కూర్చోవాలి. పాదాలను నేలపై ఉంచి కుర్చీలో కూర్చోవాలి. వీపును నీటారుగా ఉంచాలి. భుజాలు సడలించాలి. తలను వెన్నెముకతో సమలేఖనం చేయాలి. వంగడం, లేదా ముందుకు వంగడం మానుకోవాలి. ప్రతీ అరగంటకు ఒకసారి లేచి అటూ ఇటూ నడవాలి. వీలుంటే స్ట్రెచింగ్, మొబిలిటీ వ్యాయామాలు చేయాలి. పౌష్టికాహారం, కాల్షియం, విటమిన్ డి ఉండే ఆహారం తీసుకోవాలి. ఎక్కువ నీరు తాగాలి.

వెన్నెముక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

డాక్టర్ పి. నర్సింగరావు, న్యూరోసర్జన్ (అసోసియేట్ ప్రొఫెసర్)



మన దేహానికి వెన్నెముకే ఆధారం. అదే సరిగా లేకపోతే అనేక సమస్యలు వస్తాయి. ప్రతీ ఒక్కరు వెన్నెముకను ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. సమస్య తలెత్తినప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి. తీవ్రమైన మెడనొప్పి, నడుపు నొప్పి వచ్చినప్పుడు, మెడ నుంచి చేయి వరకు, కాళ్లకు వస్తున్నప్పుడు, చేతులుగానీ కాళ్లలోగానీ తిమ్మిర్లు, పట్టు కోల్పోతున్నట్టు అనిపించనప్పుడు, మూత్ర, మల విసర్జన సమయంలో మంట, ఆపుకోలేకవడంలో గానీ సమస్యలున్నప్పుడు డాక్టర్‌ను తప్పనిసరిగా సంప్రదించి చికిత్స పొందాలి.

వెన్ను నొప్పి వస్తే నిర్లక్ష్యం తగదు

డాక్టర్ శ్రీకాంత్ ఈగ, స్పైన్ సర్జన్



తీవ్రమైన వెన్ను నొప్పిని నిర్లక్ష్యం చేయడం వల్ల వెన్నెముకకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. వెన్నెముకకు ప్రస్తుతం అధునాతన వైద్యం అందుబాటులో ఉంది. హర్నియేటెడ్ డిస్క్, స్పైనల్ స్టోనోసిస్, డీ జనరేటివ్ డిస్క్ డిసీస్, వెన్నెముక ఇన్ఫెక్షన్లు, ఫెయిల్డ్ బ్యాక్ సర్జరీ సిండ్రోమ్, సయాటికా, స్పైనల్ ఫ్రాక్చర్స్, స్పైనల్ ట్యూమర్లు, స్కోలియోసిస్, కైపోసిస్, రాడిక్యూలోపతి లాంటి సేవలు ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్నాయి.


దామెర పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

నిజాయితీతో ప్రజలకు సేవలందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

దామెర, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి నిజాయితీతో సేవలు అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. వార్షిక పోలీస్‌స్టేషన్ల తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన దామెర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌తో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరు వంటివి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులతో పాటు ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. ఏదైనా సమస్యపై దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీపీ గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ ఇ.కిషోర్‌కుమార్, పరకాల రూరల్ సీఐ పి.రంజిత్‌రావు, దామెర ఎస్సై అశోక్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

రామప్పలో వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ ప్రారంభం

- వివిధ రాష్ట్రాల నుంచి 40 మంది వలంటీర్ల హాజరు
- కాకతీయుల సంపదను సంరక్షించుకుందామని ములుగు కలెక్టర్ పిలుపు

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): యునెస్కో గుర్తింపు పొందిన మండలంలోని పాలంపేటలో ఉన్న రామప్ప ఆలయంలో ప్రపంచ వారసత్వ వలంటీర్ (డబ్ల్యూహెచ్‌వీ) శిబిరం మంగళవారం ప్రారంభమైంది. 12 రోజులపాటు ఈ క్యాంపు కొనసాగనుండగా తొలిరోజు ప్రొఫెసర్ ఎం.పాం దురంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ములుగు కలెక్టర్ టి.ఎస్.దివా కర మాట్లాడారు. కాకతీయుల సంపదను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, శిబిరంలో వివిధ రాష్ట్రాల నుంచి 40మంది వలంటీర్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. కాకతీయుల వారసత్వ సంపద సంరక్షణ, ప్రచారంపై వారికి అవగాహన కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు. కాకతీయుల విశిష్ఠ నిర్మాణ సాంకేతికత, నిర్మాణశైలి గురించి తెలుసుకోవడానికి వలంటీర్లు హాజరుకావడం శుభపరిణామం అన్నారు. థియరీ తరగతులు, క్షేత్ర పర్యటనల వల్ల వారికి భారతదేశంలో ఉన్న కాకతీయుల కట్టడాల చరిత్రను చూపించిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అసిస్టెంట్ ప్రమోటర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, ఆర్గనైజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



హెరిటేజ్ క్యాంపునకు హాజరైన వివిధ రాష్ట్రాల వలంటీర్లు, అధికారులు

బాధ్యతలు చేపట్టిన సెక్యూరిటీ అధికారి

కాకతీయఖని, అక్టోబరు 15, (ఆంధ్రజ్యోతి): సింగరేణి భూపాలపల్లి ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారిగా సిలివేరి మురళీమోహన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా నుంచి భూపాలపల్లికి ఆయన బదిలీ అయ్యారు. ఏరియా జీఎం కార్యాలయంలో రిపోర్ట్ చేశారు.


మురళీమోహన్

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ

చిట్యాల, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలుగా సీసీ కెమెరాలు దోహదపడుతాయని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. మండలంలోని చల్లగరిగలో దాత సహాయంతో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరా లను డీఎస్పీ మంగళవారం ప్రారంభించారు. శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అన్ని గ్రామాల్లో వ్యాపారులు, ప్రజలు ముందుకొచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్‌కుమార్, ప్రొహిబిషనరీ ఎస్సైలు మహేష్, రాజశేఖర్, పీసీలు నవీన్, సందీప్, నాగరాజు, గ్రామస్థులు కర్రె అశోక్‌రెడ్డి, నాగరాజు, బండి రాజు, ఆకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల గ్రామసభలు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలంలోని అంకన్నగూడెం, కన్నాయిగూడెం గ్రామాల్లో మంగళవారం వేర్వేరుగా పోలీసుల గ్రామసభలు జరిగాయి. ఈసందర్భంగా సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని ఆయా శాఖల ఉన్నతాధికా రులకు తెలియజేస్తామని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు నేరుగా రావొచ్చని, మధ్యవర్తులను తీసుకుని రావొద్దని సూచించారు. ఈ గ్రామసభల్లో పోలీస్ సిబ్బంది, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు లైబ్రరీ బుక్స్ పంపిణీ

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ములుగులోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మంగళవారం బాలరక్ష భారత్ ఫ్యూర్‌ప్లే, విద్యాశాఖ సమన్వయంతో లైబ్రరీ బుక్స్, డస్ట్‌బిన్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ మాట్లాడుతూ అందరూ చదవాలి, అందరూ ఎదగాలని అన్నారు. లైబ్రరీ బుక్స్ అన్ని తరగతుల విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. బాలరక్ష భారత్ ప్రతినిధి తేజావత్ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఏటూరునాగారం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటీఐ)లో కొత్తగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఆర్‌ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మానుఫ్యాక్చరింగ్ కంట్రోల్ ఆటోమేషన్‌లో 40 సీట్లు, ఇండస్ట్రియల్ బొటిక్స్ అండ్ మానుఫ్యాక్చరింగ్‌లో 40, ఆర్టీజన్యుసింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్‌లో 20, బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫైయర్‌లో 24, అడ్వాన్స్‌డ్ ఎనిమేషన్ టెక్నీషియన్‌లో 24, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్‌లో 24 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కోర్సులను ఈ నెల 15 నుంచి 19 వరకు ఎంపిక జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫొటో

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫొటోసైజు సైతం ప్రభుత్వమే ఖరారు చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో మండలంలోని గ్రామ పంచాయతీలతోపాటు ఎంపీడీవో కార్యాలయంలో సీఎం ఫొటోను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ నుంచి ఫొటో ఖరీదు చేసిన బిల్లు పెట్టు కునే అవకాశం ఉంది. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఎంపీవో శ్రీనివాస్ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు

వాజేడు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-భూపాలపట్నం 163వ జాతీయ రహదారి జగన్నాథపురం వద్ద ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో పోలీసులు నివారణకు చర్యలు చేపట్టారు. వాజేడు ఎస్సై రుద్రారపు హరీశ్ జగన్నాథపురం జాతీయ రహదారి వద్ద మంగళవారం బారికేడ్లను ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాజేడుకు మలుపుతిప్పే క్రమంలో వచ్చిపోయే వాహనాలను చూసుకుంటూ రోడ్డు దాటాలన్నారు. బారికేడ్లు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యపరీక్షలు

వెంకటాపురం(నూగూరు), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యాధికారి స్నేహ 24 మంది మహిళలకు మంగళవారం వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురి నుంచి రక్తనమూనాలు సేకరించారు. అనంతరం మండలంలోని నూగూరు, మంగవాయి, వీరభద్రవరం, శివాపురం గ్రామాల్లో ప్రజలకు వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆశిష్, సోహెల్, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో 'బేటీ బచావో'

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమాధికారి చెన్నయ్య పాల్గొన్నారు. ఆడపిల్లలపై ఉండే వివక్ష, హింస, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 1098 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

యువత వ్యసనాలకు బానిస కావద్దు

మల్హర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు బానిక కావద్దని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొయ్యూర్‌లో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామస్థులతో మమేకమై వారికి వ్యసనాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, గంజాయి, గుడుంబా వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. వ్యసనాల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ కాపుకొచ్చే..

- భూపాలపల్లి జిల్లాలో 5 వేల ఎకరాల్లో సాగు
- తొలి విడత సాగులో వెయ్యి ఎకరాల్లో గెలలు
- మరో 3-4 నెలల్లో రానున్న దిగుబడి ఫలితాలు
- అంతర పంటలతోనూ ప్రత్యామ్నాయ ఆదాయం


భూడిదపల్లిలో ఆయిల్‌పామ్ తోట


ఆయిల్‌పామ్ చెట్టుకు గెలలు

కాటారం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుపై భూపాలపల్లి రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. నాటిన మూడేళ్ల తర్వాత దిగుబడులు వచ్చి ఆదాయం సమకూరే ఈ పంట తొలి ఫలితం అందించనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో జిల్లాలో మూడేళ్ల క్రితం మలేషియా, సింగపూర్ నుంచి బ్రీడ్‌గా తెచ్చి నాటిన ఆయిల్‌పామ్ తోటల్లో కాపు (గెలలు వేయడం) మొదలైంది. జిల్లా పరిధిలోని హెచ్‌వోలు, హెచ్‌ఈవోలు ఖమ్మం జిల్లా అశ్వరావుపేట నుంచి పురుగులు (వీవిల్స్) తెప్పించి ఆయిల్‌పామ్ మొక్కకు వచ్చిన మగ పూవుల(గెలలు)పై వేసిన అనంతరం ఆడ గెలలపై వాలి అధిక దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకోవడంతో గెలల సంఖ్య బాగా వస్తోంది. మంచి యాజమాన్య పద్ధతులు పాటించి, ఉద్యానవన శాఖ అధికారుల సలహాలు, సూచనలతో ఎరువులు, నీటి యాజమాన్యం అవలంబిస్తున్న రైతుల ఆయిల్‌పామ్ తోటల్లో ఒక్కో మొక్కకు భారీగా గెలలు వేయగా మరో నాలుగు నెలల్లో తొలి పంట కోతకు రానుంది.

5 వేల ఎకరాల్లో..

జిల్లాలోని 12 మండలాల్లో అధికార యంత్రాంగం చొరవ, ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు ఆయిల్‌పామ్ సాగును చేపట్టారు. మూడేళ్లుగా 1400 మందికి పైగా దీనిపై మక్కువ చూపుతున్నారు. సుమారు 5 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుచేశారు. కాటారం డివిజన్‌లో మూడేళ్లుగా సుమారు వెయ్యి ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అయింది. భూపాలపల్లి డివిజన్‌లో 4 వేల ఎకరాల్లో సాగు అవుతోంది. కాటారం, మహదేపూర్, మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో సాగునీటి సౌకర్యం ఉన్న వివిధ రకాల భూముల్లో రైతులు ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. కొన్నిచోట్ల మూడేళ్ల క్రితం సాగు చేయగా, మరికొన్ని చోట్ల గతేడాది చేపట్టారు. డ్రిప్ (బిందు సేద్యం) విధానంతో మొక్కలకు సాగు నీరు అందిస్తూ పలువురు రైతులు మంచి యాజమాన్య పద్ధతులు చేపడుతుండగా చెట్లు ఏపుగా ఎదుగుతున్నాయి. ఆయిల్‌పామ్ చెట్లు ఏడాది నుంచి గెలలు వేయగా అధికారుల సూచనల మేరకు రైతులు మొదటి 35 నెలలు వాటిని తీసేసి మూడో సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఉత్పత్తి కోసం కాపు వచ్చిన వాటిని తెంపేయకుండా వదిలేసి దిగుబడి కోసం ఎదురుచూస్తున్నారు.

దిగుబడి ఇలా..

జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు పథకం ప్రారంభమైన మొదటి విడతలో సాగైన సుమారు 900 ఎకరాల్లో పంట దిగుబడి మరో నాలుగు నెలల్లో రానుంది. పలువురు రైతులు ఆయిల్ పామ్ తోటల్లో మంచి యాజమాన్య పద్ధతులు పాటించారు. దీంతో మొక్కలకు భారీగా గెలలు వేయడంతో దిగుబడులు బాగానే వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చెట్లు 10 గెలలు వేయగా మరికొన్ని 4-5 వేశాయి. దీంతో సగటున ఆరు గెలలుగా లెక్కేయొచ్చు. ఎకరా ఆయిల్‌పామ్ తోటలో నిబంధనల మేరకు 57 మొక్కలు నాటారు. దీంతో తొలి దశలో ఎకరాకు 3-5 టన్నులు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏళ్లు గడిచే కొద్దీ దిగుబడులు ఎకరాకు 10టన్నులు ఉండొచ్చు. ప్రస్తుతం టన్నుకు మార్కెట్లో రూ.18 వేలు ధర పలుకుతోంది. మొదటి గెలల కాపు కోతకు వస్తున్న వేళ మంచి ప్రయోజనం కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఆదాయం

ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన అనంతరం చెట్లుగా మారి కాపు వచ్చే వరకు సుమారు మూడేళ్లకు పైగా కాలం పడుతుంది. నాలుగేళ్లపాటు ఆయిల్‌పామ్‌లో అంతర పంటలు సాగుచేసుకోవచ్చు. ఉద్యాన శాఖ అధికారుల సూచనలతో పలువురు రైతులు పలు రకాల అంతర పంటల సాగు మొదలెట్టారు. కొందరు కూరగాయలు సాగు చేస్తుండగా మరికొం దరు రైతులు అరటి, బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న, పత్తి వంటి వాణిజ్య, వ్యాపార పంటలు సాగు చేస్తున్నారు.

మరింత ప్రోత్సాహం అందిస్తే..

జిల్లాలో 10వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయాలనే టార్గెట్ ఉండగా ఉద్యాన శాఖ అధికారులు ఎంత అవగాహన కల్పించినా లక్ష్యానికి దూరంగా ఉండిపోయింది. ఇతర పంటలు సాగు చేస్తే 3-6నెలల్లో దిగుబడులు వచ్చి ఆదాయం సమకూరగా ఆయిల్‌పామ్‌తో నాలుగేళ్ల అనంతరం ఆదాయం వస్తుంది. ప్రభుత్వం ఎకరా ఆయిల్‌పామ్ సాగుకు నిర్వహణ కోసం రూ.2,100, అంతరపంటల సాగుకు మరో రూ.2,100 చెల్లిస్తోంది. అన్ని ఖర్చులు విపరీతంగా పెరిగిన దృష్ట్యా ప్రభుత్వం మరిన్ని ప్రోత్సహకాలందించాలని రైతులు కోరుతు న్నారు. ఎకరాకు రూ.10 వేలు సాయం అందిస్తే మరికొందరు రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకొస్తారని పలువురు అభిప్రా యపడుతున్నారు.

దీర్ఘకాలిక ప్రయోజనం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాయి. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుంది. నీటి సౌకర్యం కల్గిన భూముల్లో పంట సాగు చేసుకోవచ్చు. ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన మూడేళ్ల అనంతరం పంట దిగుబడి ప్రారంభ మవుతుంది. సుమారు మూడు దశాబ్దాల పాటు గెలలు వేయడంతో దీర్ఘకాలిక ఆదాయం పొందొచ్చు.

- సంజీవరావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి

వైద్యం చేయమంటే రేపు రమ్మన్నారు

- **ములుగు ఏరియా ఆస్పత్రి డాక్టర్లపై**

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి ఆరోపణ


ఏరియా ఆస్పత్రి ఆవరణలో నాగజ్యోతి (వైరల్ అయిన ఫొటో)

ములుగు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యతో ములుగులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వెళ్తే డ్యూటీ డాక్టర్ తనకు సామాన్యురాలిగా కూడా కనీస మర్యాద ఇవ్వకపోగా వైద్యం అందించేందుకు నిరాకరించారని, రేపు ఓపీకి రావాలంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి విమర్శించారు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సోమవారం రాత్రి 8.30 గంటల సమయంలో జ్వరం, చెవి కింద గాలిబుడగతో బాధపడుతున్న తాను ఆస్పత్రికి వెళితే డ్యూటీలో ఉన్న డాక్టర్ భవాని తనపట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని నాగజ్యోతి ఆరోపించారు. ఇప్పుడు వైద్యం చేయడం కుదరదు.. రేపు ఉదయం రావాలంటూ నిర్లక్ష్యంగా సమా ధానం ఇచ్చారని పేర్కొ న్నారు. జిల్లాస్థాయి మాజీ ప్రజాప్రతినిధి అయిన తనపట్ల ఈవిధంగా వ్యవహరించిన వైద్యులు సామాన్యుల విషయంలో ఎలా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందని తెలిపారు. మంత్రి సీతక్క ఈవిషయమై స్పందించాలని డిమాండ్ చేశారు. వైద్యులు తమ వ్యవహార శైలిని మార్చుకోవాలని నాగజ్యోతి ఆ వీడియోలో సూచించారు. ఇదే విషయమై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ స్పందించారు. నాగజ్యోతి ఆస్పత్రికి వచ్చిన సమయంలో అప్పుడు డ్యూటీలో ఉన్న డాక్టర్ చావుబతుకుల మధ్య ఉన్న రోగికి వైద్యం చేస్తున్నారని తెలిపారు. మరునాడు ఉదయం ఓపీకి వస్తే నిపుణులైన వైద్యులు ఉంటారని చెప్పారన్నారు. వైద్యం అందించేందుకు నిరాకరించినట్లు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రోజూ ఉదయం 600 మంది ఔట్‌పేషెంట్లు వస్తుండగా 50కిపైగా అత్యవసర కేసులను చూస్తున్నామని వివరణ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల వైద్యులు, రోగులకు మనోధైర్యం నింపేలా సూచనలు చేయాలని కోరారు.

జ్వరంతో ఆర్టీసీ డ్రైవర్ మృతి


సమ్మయ్య (ఫైల్)

ములుగు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలం జంగాలపల్లికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ నీరటి సమ్మయ్య (55) జ్వరంతో బాధపడుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. వరంగల్-2 డిపోలో పని చేస్తున్న సమ్మయ్య వారంరోజుల క్రితం హనుమకొండ-విశాఖపట్నం రూట్లో లహరి బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వర్తించారు. ఈక్రమంలో జ్వరం సోకడంతో తిరుగు ప్రయాణంలో హనుమకొండకు చేరుకున్న ఆయన అక్కడి ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతున్న క్రమంలో ఆరోగ్యం విషమించి మృతిచెందారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పూర్ణచందర్‌రావు

మల్హర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పూర్ణచందర్ రావు మంగళవారం విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పని చేసిన వెంకటేశ్ బదిలీపై వెళ్లగా కోరుట్ల నుంచి పూర్ణచందర్ ఇక్కడికి వచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రారంభం

చిట్యాల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ-టీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగాఎంఈవో రఘుపతి మాట్లాడుతూ ఓటరు నమోదు ఉపాధ్యాయుల ప్రాథమిక హక్కుగా భావించాలన్నారు. అర్హులైన ఉపాధ్యాయులందరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శ్రీపాల్‌రెడ్డిని సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. ఈప్రాంతం ఉపాధ్యాయులందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్, సూదం సాంబ మూర్తి, రామనారాయణ, శ్రీనివాస్, శ్రీరాం రఘుపతి, రామౌళి, సరళదేవి నీలి మారెడ్డి, బుర్ర సదయ్య, ఉస్మాన్‌అలీ, గడ్డం శంకర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో పాడి గేదే మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసు కుంది. మోరంచపల్లి వాగు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదశాత్తు విద్యుత్‌షాక్‌తో తన ముర్రాజాతి గేదే మృతి చెందినట్లు బాధితుడు బిల్ల వాసుదేవరెడ్డి తెలిపారు. దీంతో తనకు రూ.80వేల నష్టం జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గేదే మృతిపై స్పందించిన పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్‌రెడ్డి మాటాడుతూ నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కూల్చివేతపై చర్య తీసుకోవాలి

కాటారం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిద్నెపల్లి పాఠశాల పాత భవనాన్ని నిబంధనలు పాటించకుండా కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థులతో కలిసి సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులు పాఠశాలకు వచ్చిన ఎంఈవో శ్రీదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శైలజలను అడిగితే సమాధానం చెప్పలేదన్నారు. విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకుని విచారణ కమిటీ వేసి శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చాల్సి ఉండగా అలాంటివేమీ లేకుండా పైకప్పు సామగ్రిని తీసి వేలం వేశారని ఆరోపించారు. కాగా గ్రామస్థులు పలువురు అధికారులను ప్రశ్నించారు. అధికారులకు సమాచారం లేకుండా కూల్చివేతలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని వినతి

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కమిటీ నాయకుడు నరేష్ కోరారు. ఈ మేరకు మంగళవారం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పట్టణ కార్యదర్శి శంకర్‌తో కలిసి ఆర్డీవో మంగిలాల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే నెల రోజుల్లోనే విద్యారంగం బకాయిలను చెల్లిస్తా మని చెప్పిందన్నారు. కానీ, అధికా రంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ఇప్పటికీ పెండింగ్ రియింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదన్నారు.

గుడిని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

- శివసత్తుల పూజారుల సంఘం

మంగపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి), సికింద్రాబాద్‌లోని కుమ్మరిగూడ ఏరియాలో ముత్యాలమ్మతల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బహుజన, శివస త్తుల పూజారుల సంఘం జిల్లా కార్యదర్శి మానుపెల్లి వేణు గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హిందువులు, హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్న మతోన్మాదులను ప్రభు త్వాలు కొత్త చట్టాలు తీసుకొచ్చి కఠినంగా శిక్షించాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

చిట్యాల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నూతన సాంకేతిక పరిజ్ఞానం(సీఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో చిట్యాల పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన టేకు లక్ష్మయ్య, ముచినపర్తి గ్రామానికి చెందిన జీ.రాజిరెడ్డి ఇటీవల తమ సెల్‌ఫోన్లను పొగొట్టుకున్నారు. ఈమేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి సీఈఐఆర్ పద్దతిలో పిర్యాధు చేశారు. కాగా ఎస్సై శ్రావణ్‌కుమార్ బాధితులను మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేశారు. ఇటీవల పదిరోజుల వ్యవధిలో ఐదుగురి బాధితులకు సెల్‌ఫోన్లను అందిచినట్లు ఎస్సై తెలిపారు. సెల్‌ఫోన్లను గుర్తించడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బంది కోమల, మమత, లాల్‌సింగ్‌లను అభినందించారు.

ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

పీఆర్టీయూ-టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్

మొగుళ్లపల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలని పీఆర్టీయూ-టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ప్రతి ఉపాధ్యాయుడూ నవంబరు 6లోగా ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్‌లో గానీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్‌రెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలు నాగరాజు, గడ్డం అనిల్‌కుమార్, కృష్ణారెడ్డి, కుమారస్వామి, చందు, రాజయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

(5వ పేజీ తరువాయి)

మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. దసరా రోజు రాజేందర్ మద్యం బాగా సేవించాడు. దీంతో తండ్రి మందలించాడు. ఇంకా పెళ్లి కూడా కాలేదని, మద్యానికి బానిసైతే జీవితం ఎలా? అని కోప్పడ్డాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న రాజేందర్ ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న తండ్రి మండల కేంద్రంలోని స్థానిక సామాజిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. వైద్యులు ప్రాథమిక వైద్యం అందించి పరిస్థితి విషమించడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి రిఫర్ చేశారు. చికిత్స అందిస్తున్న క్రమంలోనే రాజేందర్ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బుద్దారం విద్యార్థులు

గణపురం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17, 18 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సైన్స్ డ్రామా ఫెస్టివ్- 2024 పోటీలకు మండలంలోని బుద్దారం జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మంగళవారం తెలిపారు. ఆరోగ్యం, పరిశుభ్రత అనే విభాగంలో జిల్లా స్థాయి నుంచి ఎంపికై రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. కాగా తమ పాఠశాల విద్యార్థులు దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీలకు పదిమంది విద్యార్థుల టీమ్ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంపై డీఈవో రాజేందర్, ఉపాధ్యాయులు నాగభవాని, రవి, విజయలక్ష్మి, దయాకర్‌రెడ్డి, శ్రీదేవి, కరుణాదేవి, జ్యోతి, పావని, ఎంఈవో ఉప్పలయ్య, జిల్లాసైన్స్ అధికారి స్వామి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాక్షించారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే పంటకు నష్టం

- **మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి**

గోవిందరావుపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం వల్లే మండలంలోని గాంధీనగర్, మొద్దులగూడెం గ్రామశివారుల్లో వరిపంట ఎండిపోయిందని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్ అన్నారు. ఈమేరకు మంగళవారం వారు ఆయా గ్రామాల్లో ఎండిపోయిన వరిపంటను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లక్నవరం సరస్సు కింద వర్షాకాలంలో వరిపంట ఎన్నడూ ఎండిపోయే పరిస్థితి ఎదురుకాలేదని, ఇంత పెద్ద సరస్సులో నీళ్లు ఉండి కూడా రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు. ఆయా గ్రామాల్లో సుమారు 100ఎకరాల్లో వరిపంట పూర్తిగా ఎండిపోయిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సరస్సు కింద ఉన్న కాల్వలకు మరమ్మతులు చేయించి నీటిని అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లావుడ్యా రాంచందర్, లకావత్ చందూలాల్, తాటికొండ శ్రీనివాసాచారి, అజ్మీరా సురేష్, చుక్క గట్టయ్య, బానోత్ మంగ్యానాయక్, సంతోష్, తేజావత్ హరిసింగ్, రవీందర్, రైతులు రాజేశ్వరి, బాలు, లాలు, వీరయ్య, రఘు, లక్ష్మణ్, కొండయ్య, సంజీవ, సంతోష్, సారయ్య, రాములు, ఖాసిం, హరి, శ్రీను, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

మండలంలోని లక్నవరం సరస్సు ఆయకట్టు పరిధిలో ఎండిపోయిన వరిపంటకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులు తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. తెలంగాణ రైతసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడారు. 15రోజులుగా లక్నవరం సరస్సు పరిధిలోని శ్రీరాంపతికాల్వ చివరి ఆయకట్టుకు సంబంధిత అధికారులు నీరందించకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కొందరు రైతులు అక్రమసాగు చేయడం వల్ల నీరు కిందికి రాలేదని, ఇందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించా లన్నారు. ఎండిపోయిన పంటలను అధికారులు సర్వేచేపట్టి ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సృజన్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తీగల ఆగిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, రైతులు రాసపోతు రవీందర్, మారబోయిన సారయ్య తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

మహదేవపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల మహదేవపూర్‌లో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు సి.హెచ్.రాజేందర్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం అణుపరీక్షలు నిర్వహించి భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన నిలబెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, వేముల రమేష్, పోరిక రాజు, మాధవి, శాఖమూరి రవీందర్, జి.రమేష్, కె.మున్నయ్య, పరశురాములు, మాధవి, రమ్య, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- చిట్యాల (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు రాజ్‌మహ్మద్, గోళ్ల సతీష్, ఆకుల రమేష్, బండి సంపత్‌కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్ నిర్వాహకులపై ఫిర్యాదు

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ నెల14న కుటుంబ సమేతంగా రెస్టారెంట్‌కు వెళ్లి బిర్యాని ఆర్డర్ పెట్టామన్నారు. దీంతో బిర్యానితో ఇచ్చిన సూప్ బుడ్డిపోయి ఉన్నటు తెలిపారు. దీంతో నిర్వాహకులను పిలిచి వేరొక సూప్ అయినా ఇవ్వాలని సూచిస్తే తమపైనే దురుసుగా మాట్లాడారన్నారు. అలాగే, రెస్టారెంట్‌లో నార్మల్ వాటర్ బాటిళ్లు ఇవ్వకుండా ప్రత్యేకంగా తమ లోగోలతో ఉన్న సీల్ బాటిళ్లను మాత్రమే విక్రయిస్తూ అదన ంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో చెల గాటం ఆడటం సబబు కాదని, వెంటనే ఫుడ్ ఇన్ స్పెక్టర్ చొర చూపి రెస్టారెంట్‌ను తనిఖీలు చేసి చర్యలు తీసుకో వాలని ఆమె డిమాండ్ చేశారు. కాగా, ఇదే విషయమై ఫుడ్ ఇన్ స్పెక్టర్‌ను వివరణ కోరగా తమకు ఫిర్యాదు చేసిన మాట వాస్త వేమన్నారు. త్వరలోనే తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.